తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్‌విందు

నవతెలంగాణ-బోధన్

రంజాన్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని షఫీ చమాన్‌లో ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ ప్రజలు రంజాన్ పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని తెలుపుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ పురస్కరించుకొని నిరుపేద ముస్లిం మైనారిటీలకు రంజాన్ కానుకలను ప్రభుత్వం ద్వారా అందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2006-2007 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల సహకారంతో స్వర్గీయ వెలమ ప్రకాష్‌రెడ్డి, గడ్కోల్ జ్ఞాపకార్థంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను నిజామాబాద్ ఆర్‌సీఓ మేరీ ఏసు పాదం, అధ్యాపకులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎంపీటీసీ ఉమాదేవి, రైతుబంధు మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు డాక్టర్ రాజన్న, డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ సాయన్న, డాక్టర్ రాజేశ్వర్ నాయక్, బాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని
భావితరాలకు అందించాలి

- జయంతి వేడుకల్లో వక్తల పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని భావితరాలకు అందించాలని వక్తలు పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్ధంగా హక్కులు కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అంతకుముందు పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మేయర్ నీతూకిరణ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తదితరులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. అంబేద్కర్‌కు శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం, హైదరాబాద్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు జెడ్పీ చైర్మన్, కలెక్టర్, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు రాష్ట్ర రాజధానికి బయలుదేరి వెళ్లారు. అనంతరం ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని అంశాలపై లోతైన ఆలోచనలు చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. ప్రపంచంలోనే ఎంతో గొప్పదైన భారత రాజ్యాంగ సారాంశం రాజ్యాంగ పీఠికలో పేర్కొనబడిందని అన్నారు. సమసమాజ నిర్మాణానికి, అన్ని వర్గాల వారి సమానత్వానికి


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, తదితరులు

రాజ్యాంగంలో ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారానే నేడు అందరికీ హక్కులు, ఫలాలు అందుతున్నాయన్నారు. ఆ మహనీయుడి గొప్పతనాన్ని చాటేందుకు ప్రభుత్వం అధికారికంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందని అన్నారు. రాష్ట్ర రాజధానిలో 125 అడుగుల భారీ విగ్రహాన్ని ప్రభుత్వం ఆవిష్కరించడం ఈ ఏడాది అంబేద్కర్ జయంతికి మరింత ప్రత్యేకత చేకూర్చిందని అన్నారు. కాగా, అంబేద్కర్ పరితపించిన విధంగా విద్యార్జనకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. విద్యతోనే సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని అన్నారు. గొప్పగా లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు గట్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. బెస్ట్ అవైలేబుల్ స్కీం కింద పాఠశాలల సంఖ్యను పెంచుతూ మరింత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులకు ప్రైవేట్ బడులలో ఉచితంగా ప్రవేశాలు లభించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని ఆసక్తి, అర్హత కలిగిన వారికి ప్రభుత్వం 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో షెడ్యూల్డు కులాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో చర్చించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిని శశికళ, నిజామాబాద్ ఆర్డీఓ రవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, దళిత, బీసీ సంఘాల ప్రతినిధులు బంగారు సాయిలు, చెన్నయ్య, రాజేశ్వర్, శ్రీనివాస్, సంతోష్, విజయ్ కుమార్, సుభాష్, జ్యోతిరాజ్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు మనువాదాన్ని ఎదిరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు నివాళి

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఎడపల్లి/భిక్కనూర్

రాజ్యాంగ పరిరక్షణకు మనువాదాన్ని ఎదిరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని పులాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు ర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఏ రమేష్‌బాబు మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న వ్యత్యాసాలను తొలగించటానికి, వివక్షత, అంటరానితనం రూపుమాపటానికి భారత పాలకవర్గానికి దిశానిర్దేశం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించి అమలు జరపాలని ఆదేశిస్తే.. నేటి పాలకులు మనుధర్మ శాస్త్రాన్ని అనుసరిస్తూ, చాతుర్వర్ణ వ్యవస్థ అనుగుణంగా కులాలు మతాలు వ్యత్యాసాలను ప్రోత్సహిస్తూ కొద్దిమంది పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలనను కొనసాగిస్తున్నారని తెలిపారు. లౌకిక ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే పద్ధతుల్లో మతతత్వ విధానాలతో ముందుకు పోతున్నారని తెలిపారు. అందువల్ల ప్రజలందరూ ఐక్యంగా జీవించాలన్నా, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవాలన్నా భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ మనుధర్మ సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తూ ఐక్య పోరాటాలకు ప్రజలందరూ సిద్ధపడాలని అన్నారు. ధనిక, పేద వ్యత్యాసాలు లేకుండా, వివక్షత అంటరానితనం లేని సమాజ నిర్మాణం కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్దివెంకట్రాములు, నూర్జహాన్, సబ్బని లత, ఎం.గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు పి.సూరి, సుజాత, విగ్నేష్, కటారి రాములు, కృష్ణ, మహేష్, వేణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


కంఠేశ్వర్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ ఆలోచనలను భావితరాల ముందుకు తీసుకెళ్దాం..

ఎడపల్లి : అంబేద్కర్ ఆలోచనలను భావితరాల ముందుకు తీసుకెళ్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు సబ్బని లత అన్నారు. మండలంలోని జానకంపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్లను, ఓటు హక్కులు కల్పించిన మహనీయుడు అని అన్నారు. అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను వాడవాడలా తీసుకెళ్లాలని అన్నారు. అదేవిధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాయడం దారుణమని తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరుబాటకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎడపల్లి మండల కార్యదర్శి జంగం గంగాధర్, నాయకులు లక్ష్మి, వర్ష, సాయిలు, బాలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంలోని మొదటి పేజీని అమలు చేయాలి..

భిక్కనూర్ : రాజ్యాంగంలోని మొదటి పేజీని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహ అన్నారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో మల్లుస్వరాజ్యం కాలనీలో 132వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనాల కోసం పని చేయాలని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగంలోని మొదటి పేజీని ఈ ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ నివ్వాలని జీవించే హక్కు మాట్లాడే హక్కు కల్పించారన్నారు. మొదటి పేజీ ప్రకారం జిల్లాలోని పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, చంద్రకళ, సిద్ధిరాములు, రమణ, శ్యామల, బాలమని తదితరులు పాల్గొన్నారు.


భిక్కనూర్‌లో..


ఎడపల్లిలో..

దళారులను నమ్మి మోసపోవద్దు

- సొసైటీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్


నసురుల్లాబాద్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నసురుల్లాబాద్/కోటగిరి

దళారి వ్యవస్థను పూర్తిగా రూపుమాపడం కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని మైలారం సొసైటీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని మైలారం, నసురుల్లాబాద్ గ్రామల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎంపీపీ పాల్త్య విఠల్, సొసైటీ అధ్యక్షులు, శ్రీనివాస్, గంగారాం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైలరాం సొసైటీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించి పూర్తిగా నష్టపోతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని తెలిపారు. కల్లాల వద్దకే వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు, సర్పంచ్ అరిగే సాయిలు, మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్, చుంచు నారాయణ, సాయిలు, రైతులు, ప్రజాప్రతినిధులు, సొసైటీ సీఈఓ నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

కోటగిరి : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం మండలంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలు శుక్రవారం ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 ప్రభుత్వం మద్దతు ధర అందజేస్తుందని శంకర్ పటేల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విండో అధ్యక్షులు కూచి సిద్దు, వైస్ ఎంపీపీ బాల్ థాకరే, మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ అమీద్, మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, నాయకులు పి.సాయులు, సలీం, అనిల్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.


కోటగిరిలో..

18న మండల జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-జుక్కల్

ఏప్రిల్ 18వ తేదీన మండల జనరల్ బాడీ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ సర్పార్ యశోదా నీలుపటేల్ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీవో యాదగిరి తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే హన్మంత్ షిండే రానున్నారని తెలిపారు.

రంజాన్ తోఫాలను అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామ సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేషు గారి భూమిరెడ్డి శుక్రవారం నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎస్.కె మహబూబ్, అమీర్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భిక్కనూర్



మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో సాయంత్రం ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన యశోద నివాసపు గుడిసె దగ్ధమైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన శ్రీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.2వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మహేందర్, క్యాషియర్ ఎల్లం, ఎ.ఎల్లం, కార్యదర్శి బుదయ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం

- అమీర్‌నగర్‌లో 40ఎకరాల్లో నేలరాలిన వరి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అమీర్‌నగర్‌లో బుధవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం, రైతులకు అపారనష్టాన్ని మిగిల్చింది. అర్ధరాత్రి రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులకు గ్రామంలో వరి పొలాలకు పంట నష్టం జరిగింది. గ్రామంలోని 20 మంది రైతుల పొలాల్లో 40 ఎకరాల వరకు వరి పంట అకాల వర్షానికి దెబ్బతింది. ఈదురు గాలుల మూలంగా కోతకు వచ్చిన వరి పంట గింజలు రాలిపోయాయి. విషయం తెలుసుకున్న కోనాసముందర్ క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి నిఖిల్ అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టానికి గురైన రైతుల వివరాలను సేకరించారు. పంట నష్టం వివరాలను వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలియజేశారు. కాగా చేతికి వచ్చిన పంట నేల రాలడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.


రాలిన ధాన్యం చూపుతున్న రైతులు


పొలంలో రాలిన ధాన్యం

కన్నుల పండువగా
పెద్దమ్మ పెద్దిరాజు కల్యాణ వేడుకలు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం పెద్దరాజు పెద్దమ్మ కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు పున్న లక్ష్మణ్ ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలకు ముఖ్య అతిథిగా జడ్పీటీసీ తీర్మల్‌గౌడ్, సర్పంచ్ అంజలి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అబ్రబోయిన పెద్ద బాలయ్య, ప్రధాన కార్యదర్శి బోయిని సత్యం, ఉప కార్యదర్శి నాగారపు రాజు, కోశాధికారి కామిండ్ల నరసింహులు, ముఖ్య సలహాదారులు కామిండ్ల కృష్ణ, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దమ్మ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా..

పెద్దమ్మ ఆలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో పెద్దరాజు పెద్దమ్మ కల్యాణ మహోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేశామని, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. దోమకొండ పెద్దమ్మ ఆలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పెద్దమ్మ ఆలయంలో 25వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పెద్దరాజు పెద్దమ్మ కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘము సభ్యులు మాజీ మంత్రి షబ్బీర్ అలీని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అబ్రబోయిన పెద్ద బాలయ్య, ప్రధాన కార్యదర్శి బోయిని సత్యం, ఉప కార్యదర్శి నాగారపు రాజు, కోశాధికారి కామిండ్ల నరసింహులు, ముఖ్య సలహాదారులు కామిండ్ల కృష్ణ, డైరెక్టర్లు పున్న రాములు, గరిగే సురేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ బైక్ ర్యాలీ


బైక్‌ర్యాలీలో ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-బోధన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతిల సందర్భంగా శుక్రవారం ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాజన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని ఆచన్‌పల్లి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం బోధన్ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ బోధన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మానికొల్ల గంగాధర్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు లక్ష్మి గారి భూమయ్య, ఎమ్మార్పీఎస్ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి పానుగంటి భరత్ కుమార్, మహిళా విభాగం జిల్లా నాయకురాలు పద్మ, బీజేపీ దళిత మోర్చా నాయకులు అడ్లూరి శ్రీనివాస్, ఆకారం రమేష్, ఖదీర్, శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈలు తెలిపారు. నెలవారీ మరమత్తులో భాగంగా మూడవ శనివారం పట్టణంలోని పవర్ హౌస్, మిర్చి కాంపౌండ్, తిలక్ గార్డెన్, సుభాష్ నగర్, అర్సపల్లి, వినాయక నగర్, బోర్గం, ముబారక్ నగర్, గోపనపల్లి ప్రాంతాల్లోని విద్యుత్ ఉపకేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని నగర ఏడీఈ టౌన్1 ఆర్.చంద్రశేఖర్, ఏడిఈ టౌన్-2 తోట రాజశేఖర్, ఏడిఈ టౌన్-3 పీ.వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-మాక్లూర్



మాక్లూర్ సొసైటి పరిధిలోనీ డికంపల్లి, బొంకన్ పల్లి, కొత్తపల్లి, చిక్లీ, గుంజిలి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటి చైర్మన్ గోపు లక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనే ఘన నివాళి



జక్రాన్‌పల్లి : తొర్లికొండలో నివాళ్లు అరిస్తున్న నాయకులు

- అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు
- ఘనంగా బాబాసాహెబ్ 132వ జయంతి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132జయంతిని శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాలు, పార్టీలు, కులసంఘాల ఆధ్వర్యంలో ఆంబేద్కర్ విగ్రహాలు, ఫొటోలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. పలుచోట్ల అన్నదానాలు చేశారు.అంబేద్కర్ ఫొటోలతో గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.

నవతెలంగాణ-విలేకరులు

కంఠేశ్వర్:అంబేద్కర్ ఆశయాలను సమాధి చేయాలని ఆర్ఎస్ఎస్, బీజేపీ చూస్తుందని సీపీఐ(ఎం), సీఐటీయూ కార్యదర్శులు రమేష్ బాబు, నూర్జహాన్ వెల్లడించారు. నిజామాబాద్‌నగరంలోని పూలాంగ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఎడపల్లి మండలం నెహ్రూనగర్‌లో భూపోరాట కేంద్రంవద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ రాష్ట్రం ఏర్పడితే దేశ సమైక్యతకు గొడ్డలిపెట్టు అని అంబేద్కర్ ఆనాడే చెప్పారని అన్నారు. కుల నిర్మూలన కోసం అంబేద్కర్ పనిచేస్తే అందుకు భిన్నంగా ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీ చాతుర్వర్ణ వ్యవస్థను కోరుతుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కృష్ణ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సుజాత, ఫరూక్, కలుజాన్, రాధిక సునీత, యాస్మిన్ జరీనా, తదితరులు పాల్గొన్నారు. కేవీపీఆఎస్ అధ్యక్ష కార్యదర్శులు కొండ గంగాధర్, మల్యాల సుమన్ తదితరులు పూలాంగ్‌లో నివాళ్లు అర్పించారు.

భారత్‌కు మార్క్స్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్‌పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ అన్నారు. బీఎల్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిగాద సిద్ధిరాములుతో కలిసి పూలాంగ్‌చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ బుస్సాపూర్ శంకర్ టీ సేవ్ లోగోను ఆవిష్కరించారు.

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజు గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివళులు అర్పించారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో అదనపు పోలీస్ కమీషనర్ (ఎ.ఆర్) పి. గిరిరాజు, అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) జి. మధు సుదన్ రావు అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా శుక్రవారం నివాళులు అర్పించారు.

నిజామాబాద్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, పులాంగ్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ గల్లీ ఎస్సీ మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ దండు నీతుకిరణ్ పాల్గొన్నారు. నాయకులు నీలగిరి రాజు ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం పోచమ్మ గల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోచమ్మ గల్లి మాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ ప్రారంభించారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా జల్లాధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి, పులాంగ్‌లో విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

మనుధర్మాన్ని మట్టుపెట్టడమే మహనీయునికి అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్ పిలుపునిచ్చారు. నగరంలోని బహుజన కాలనీలో సేవా సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి మల్యాల గోవర్ధన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో అంబేద్కర్ జయంతిని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్, రాష్ట్ర పరిశీలకులు మదన్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ధన్‌పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. నిజామాబాద్ నగరంలోని పులాంగ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సూర్యనారాయణ నగరంలోని వివిధ డివిజన్లలో దళిత సోదరులతో కలిసి జెండా ఎగరవేశారు. పూలాంగ్ చౌరస్తాలో ధన్ పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ విజిలెన్స్ చైర్మన్ జి. శ్రీహరి గౌడ్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ హనుమా గౌడ్, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ నారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆర్మూర్ :పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వివిధపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఆర్డీవో కార్యాలయంలో శ్రీనివా సులు, ఏసీపీ ప్రభాకర్ రావు, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, పూజ నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలా వెంకటేష్, తెలంగాణ జాగృతి నియోజకవర్గ నాయకులు మక్కల సాయినాథ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస బాలు, జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుజరాతి నివేదన్, బాల్కొండ వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకురాలు పిప్పెర లావణ్య దళిత ప్రజా సంఘాల నాయకులు, బీజేపీ, సీపీఐ, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. దళిత ప్రజా సంఘాల నాయకులు జంగం అశోక్,, న్యాయవాది ఆవుల అశోక్, సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు ,సిఐటియు నాయకులు పల్లపు వెంకటేష్, కుతాడి ఎల్లయ్య, నాగరాజు, కౌన్సిలర్లు తలారి మీనా చందు, సాయికుమార్, కొంత మురళి, బీజేపీ నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, పల్లె గంగారెడ్డి, జెస్సు అనిల్, పాలెపు రాజు, నూతల శ్రీనివాస్‌రెడ్డి, రాంపూర్‌లో సర్పంచ్ బంటు దయానంద్, పి ప్రీలో సొసైటీ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి, మిర్దాపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ మధువర్మ తదితరులు అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.



మోపాల్‌లో..

మోర్తాడ్:మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ ధరణి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ తో పాటు కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. మండలంలోని శెట్పల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో ఎస్సై ముత్యంరాజ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తాసిల్దార్ బావయ్య, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రాజు పాల్, జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.



ఆర్మూర్ : రాంపూర్‌లో నివాళ్లు అర్పిస్తున్న సర్పంచ్ బంటుదయానంద్, తదితరులు

కమ్మర్‌పల్లి :మండలంలోని ఆయా గ్రామాలు, పంచాయతీల్లో, యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలు, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప్లూర్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, యువజన సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

మాక్లూర్ :మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అంబేద్కర్ యువజన సంఘల అధర్యంలో ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో పాల్గొన్నారు. మాదాపూర్ గ్రామంలో నిజామాబాద్ బ్లడ్ బ్యాంక్ వారు నిర్వహించిన రక్తదాన శిబిరంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు 12 మంది రక్తదానం చేశారు.

కమ్మర్‌పల్లి:యువత అంబేద్కర్ బాటలో ముందుకు సాగాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. విద్యావంతులుగా ఉన్నప్పుడే సమాజంలో మార్పు అనేది జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రపంచ వ్యాప్తంగా జ్ఞానం పుట్టిన దినంగా ఉత్సవాలు చేసుకోవడంభారత దేశం గర్వించదగ్గ విషయం అన్నారు. అందరూ సమానంగా, స్వేచ్ఛగా జీవించాలని నిరంతరం సమ సమాజం కోసం పాటుపడ్డ వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం మండల కేంద్రంలో యువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్ని గ్రామాల్లో మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు పాలెపు నర్సయ్య, కన్వీనర్ నిమ్మ రాజేంద్రప్రసాద్, లెక్చర సాయన్న, మండల నాయకులు నరేందర్, గంగాధర్, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు వినయ్, రామంజి, సంజాయ్, ప్రవీణ్, రాజు, సుభాష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల:ఏర్గట్ల, తొర్తి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తొర్తిలో ఎస్సి కులసంఘాల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నల్ల లావణ్య,జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,ఎంపీటీసీ జక్కని మధు సూధన్,సర్పంచ్లు గుల్లే లావణ్య గంగాధర్, కుండ నవీన్, ఉపసర్పంచ్ తాహెర్, ప్రజలు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:అంబేద్కర్ రాజ్యాంగం రాయకపోతే రాజుల పరిపాలన కొనసాగేదని మండలా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సొప్పరి వినోద్ అన్నారు. మండలంలోని తొర్లికొండ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జక్రాన్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోప్పరి వినోద్ . కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవి, మేకల కైలాష్ , కనుక రాజేష్, గన్న లక్ష్మణ్ , కోటగిరి మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లమల్ల వినోద్ శ్రీనివాస్, అభి , తదితరులు పాల్గొన్నారు

నిజామాబాద్‌సిటీ:అంబేద్కర్ ఆశయాల సాధనే ఆయనకు ఘన నివాళి అని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్ కోటగల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పులాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక కులానికి సంబంధించిన వారు కాకుండా అందరివాడని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ మనుస్మృతి తేవడానికి కుట్రలు చేస్తుందని రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు.

పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పులగం.మోహన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాములు, మండల అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా, మండల సభ్యులు అంబేద్కర్‌కు విగ్రహానికి పూలమాలవేశారు.

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నగర కమిటీ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.

టిడిపి నిజామాబాద్ పార్లమెంట్ పరిధి లోని అర్బన్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ హాజరై పులాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, కోయెడీ నర్సింలు, కల్లేడ గంగాధర్, లవంగ రాజు, శంకర్ ముదిరాజ్, నవటే నర్సయ్య, అర్సపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఇందూర్ అన్ ఎంప్లాయ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలాంగ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ తర్ల కీర్తి కుమార్, ప్రధాన కార్యదర్శి ధర్మారం అవీన్, జాయింట్ సెక్రెటరీ బోయి అనిల్, ఈసీ మెంబర్ కపిల్, నగర అధ్యక్షుడు రమేష్ కాంబ్లే, నగర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

పిడిఎస్‌యూ వ్యవస్థాపకులు జార్జి రెడ్డి , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లను ఆదర్శంగా తీసుకొని విద్యారంగ సమస్యలపైన పోరాడాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. జార్జ్ రెడ్డి 51 వ వర్ధంతి, అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కోటగల్లీ ఎన్.ఆర్ భవన్, జీజీ కాలేజ్ హాస్టల్ లో నివాళులు అర్పించారు.

నంది పేట్:మండలంలోని వెల్మల్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి విగ్రహానికి ఎస్సై శ్రీకాంత్ ,యువజన నాయకులు పూలమాలలు వేశారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర రాజధానిలో కొత్తగా నిర్మిస్తున్న సచివాలయనికి అంబేద్కర్ పేరు పెడుతూ దీంతోపాటు 125 అడుగుల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

జక్రాన్‌పల్లి:మండలకేంద్రంలోని కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పంచరంగుల జెండా ఎగురవేశారు. అంబేద్కర్ యువజన సంఘం. అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ రహదారి 44 నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి తనుజ శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ బాలకిషన్ ఎంపీటీసీలు రూపాల గంగారెడ్డి, తలారి మరియ సతీష్ , మండల కోఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, అంబేద్కర్ యువజన సంఘం, అరుంధతి యువజన సంఘం, మాల, మాదిగ కుల సంఘాల నాయకులు, బుడగ జంగం నాయకులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:డిచ్‌పల్లి, ఇందల్ వాయి మండల కేంద్రలతో పాటు గ్రామ పంచాయతీ లు, సంఘాలు,పలు పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీల అధ్యక్షులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవీపేట్:మండలంలోని పోతంగల్ గ్రామంలో జెండా ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. నాయకులు బందేల ఆనంద్, షేక్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలు సాధించేందుకు బడుగు బలహీన వర్గాలు ఏకమై రాజ్యాధికారం సాధించుకోవాలని అన్నారు.

సిరికొండ:మండలంలో ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గోసంఘీ సంఘం జెండాలను జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయి చరణ్ ఆవిష్కరించారు.

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలందరినీ సన్మానించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కామారెడ్డి నిజాంబాద్ జిల్లాకు సంబంధించిన ఏఈ గంగాధర్, సర్పంచ్ సిద్దార్థ, ఉప సర్పంచ్ జగదీష్, కోఆప్షన్ నెంబర్ అజీమ్, విడిసి ప్రెసిడెంట్ నవీన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సాయిలు, ప్రవీణ్, జంగం సాయిలు తదితరులు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి : పంచరంగుల జెండాను ఎగురవేస్తున్న నాయకులు



కమ్మర్‌పల్లి: మాట్లాడుతున్న సుంకరి విజయ్‌కుమార్



కమ్మర్‌పల్లి: నివాళ్లు అర్పిస్తున్న నాయకులు



డిచ్‌పల్లి : అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు



నిజామాబాద్‌సిటీ : నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

వేసవి సెలవుల్లో హడాక్ పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

టీపీటీఎఫ్ నాయకుల వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈ వేసవి సెలవులలో హడాక్ పదోన్నతులు,బదిలీలు చేపట్టాలని ఉపాధ్య పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మదన్ మోహన్, విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌కు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెనిగల్ల సురేష్, ఉపాధ్యక్షులు ఎం చందర్ కే.సి లింగం, జిల్లా కార్యదర్శి బి మల్లేశం,గంగా ప్రసాద్, గోపి,గంగాధర్, సురేష్ తదితరులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మదన్మోహన్ వెంటనే స్పందించి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని తెలిపారు. జిల్లా ఉపాధ్యాయుల సమస్యలు, పదో తరగతి మూల్యాంకన క్యాంపులో వసతులు, పరిమితులతోపాటు పలు అంశాలపై చర్చించారు.



వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలకేంద్రంలోని నడ్పల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం చలి వేంద్రాన్ని సర్పంచ్ కులాచారి సతీష్‌రావు, కార్యదర్శి నిట్టు కిషన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర ఎండల దృశ్య ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారని, ఇక్కడ మినరల్ నీళ్లనే ఉంచడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న సర్పంచ్, కార్యదర్శి

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కేశ్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధులు 10 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కుంచాల విమల రాజు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మైదం మహేశ్వర్, ఉప సర్పంచ్ మోత్కూరి భాస్కర్ గౌడ్, ఎంపీటీసీ మున్నూరు గంగాధర్, మండల బీఆర్ఎస్ శాఖ ఉపాధ్యక్షులు యాటకర్ల దేవేష్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, కేశ్ పల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు మున్నూరు భూమన్న , గ్రామ శాఖ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు తడపాకల చిన్న భూమన్న , కేశ్ పల్లి గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మైదం పోతన్న, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.



రోడ్డుపనులు ప్రారంభిస్తున్న ఎంపిపి

నవతెలంగాణ
కామారెడ్డి
3
శనివారం 15 ఏప్రిల్ 2023

ఘనంగా బీఎస్పీ ఆవిర్భావ దినోత్సవం

● జెండావిష్కరించిన జిల్లా ఇంచార్జి గైని గంగాధర్

నవతెలంగాణ-బోధన్

ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి, బహుజన సమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాలూర మండల కేంద్రంలో బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ గైని గంగాధర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేది బహుజన సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాబోయే కాలంలో ఆర్.ఎస్ నాయకత్వంలో బీఎస్పీ పార్టీని అధికారంలోకి వచ్చేలా నాయకుల కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాజ్యాధికారమే బీఎస్పీ పార్టీ స్వప్నమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గణేష్, బీఎస్పీ బోధన్ నియోజకవర్గం ఇంచార్జి సింగడి పాండు, మండల నాయకులు సుభాష్, ఇస్మాయిల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

● సర్పంచ్ అంజలి

నవతెలంగాణ-దోమకొండ

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ అంజలి అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి మాట్లాడుతూ గ్రామంలో గతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల వివరాలను ఆదాయం వ్యయం చదివి వినిపించారు. గ్రామంలోని పలు వీధులలో పందులు, కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, వార్డ్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-సదాశివనగర్

పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలిలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన మర్కంటి గంగయ్య (70) గత కొన్ని సంవత్సరాల నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఆ బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు వెంటనే కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట అశ్విని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి మరింత విషమించడంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. మృతుడికి కొడుకు గంగయ్య ఉన్నాడు. ఇతను బతుకు దెరువు కోసం దుబాయ్ వెళ్లాడు. కోడలు స్వప్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి

● పలువురికి గాయాలు



నవతెలంగాణ-సదాశివనగర్

ట్రాక్టర్ టైర్లు పగిలడంతో బోల్తాపడి ఒకరు మృతిచెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. మండల కేంద్రానికి చెందిన మర్కంటి గంగయ్య పురుగుల మందు తాగి మరణించాడు. ఆయన దహన సంస్కరాల కోసం కట్టెలు తేవడానికి మండల కేంద్రానికి చెందిన అగుపెద్ద పోచయ్య(38), మరికొందరితో కలిసి ట్రాక్టర్‌లో వెళ్తున్నారు. ఈ క్రమంలో అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులోని 44వ జాతీయ రహదారిపై ట్రాక్టర్ టైర్లు పగిలిపోవడంతో ట్రాక్టర్ బోల్తాపడి పోచయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. జోగిని పెద్ద రాజయ్య, మర్కంటి మల్లయ్య, జోగిని స్వామికి తీవ్ర గాయాలవడంతో వీరిని చికిత్స కోరకు హైదరాబాద్‌కు తరలించారు. జోగిని బీరయ్య, మర్కంటి బీరయ్యలు సైతం కామారెడ్డిలో చికిత్స పొందుతున్నారు. కాగా పోచయ్యకు కూతురు, ఇద్దరు కుమారులున్నారు. మృతుడి భార్య సంగవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య



నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండల కేంద్రంలో మద్యానికి బానిసై ఒకరు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గులాని సాయిలు (36) మద్యానికి బానిసై శుక్రవారం మధ్యాహ్నం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. భార్య అంజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో జీపీ కార్మికుడు ఆత్మహత్య



నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోరట్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న నీరడి సంజీవ్(65) ఆర్థిక ఇబ్బందులతో తన పొలంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ కచ్చకాయల గణేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్థిక ఇబ్బందులతో సంజీవ్ శుక్రవారం తన పొలంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య బాగిర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

● బీజేపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్షలో నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదోడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఎన్నికల హామీలో అర్హులైన ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఒక్కరికీ నిర్మించి ఇవ్వలేదని తెలిపారు. దీక్షలో కేల్లూర్ సర్పంచ్ నీలావతి హనుమాన్లు, బీజేపీ మండల అధ్యక్షులు హనుమాన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో ఆయుష్మాన్ భారత్ ర్యాలీ



నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్యులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఎడపల్లిలోని పాత బస్టాండ్ వరకు అలాగే గ్రామంలోని ప్రధాన వీధులలో ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు గంగామని, సూపర్వైజర్లు భారతి, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరివాడు

ఆయన అడుగుజాడల్లో నడవాలి

● పిలుపునిచ్చిన పలువురు వక్తలు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఏ ఒక్క కులానికో.. మతానికో చెందిన వ్యక్తి కాదని.. అందరివాడని పలువురు వక్తలు అన్నారు. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పలు చోట్ల అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో పలుచోట్ల ర్యాలీలు చేపట్టారు.

-నవతెలంగాణ, విలేకరుల బృందం



మద్నూర్ : మహిళ సంఘం ఆధ్వర్యంలో..



సదాశివనగర్‌లో..



వర్ని : ఎస్ఎన్‌పురంలో..



లింగంపేట్ : మెంగారంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



మద్నూర్ : మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో..



పెద్దకొడప్‌గల్ : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..



కోటగిరి : వివేకానంద హైస్కూల్‌లో..



ఎడపల్లి : బ్రాహ్మణపల్లిలో మాట్లాడుతున్న కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి



నిజాంసాగర్‌లో..



పిట్లంలో..



తాడ్వాయి : క్రిష్టాజీవాడిలో..



తాడ్వాయిలో రక్తదానం..



భిక్కనూర్‌లో..



రెంజల్‌లో..



జుక్కల్ : లాడేగాంలో..



బోధన్..



నసురుల్లాబాద్‌లో..



గాంధారిలో..

విగ్రహావిష్కరణకు తరలిన నాయకులు

● కార్యకర్తలతో ఎమ్మెల్యే షిండే బస్సుప్రయాణం

నవతెలంగాణ-జుక్కల్/రామారెడ్డి/బోధన్

మండలంలోని ముప్పై గ్రామ పంచాయతీల నుంచి దళిత ప్రజాప్రతి నిధులు, సర్పంచులు, నాయ కులు హైద రాబాద్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు శుక్రవారం రెండు బస్సులలో ఎమ్మెల్యే హన్మంత్ షిండేతో కలిసి తరలివెళ్లారని ఎంపీవో యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడారు.. కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు బయలుదేరిన నాయకులు..

రామారెడ్డి : హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు మండలంలోని పలువురు నాయకులు బయలుదేరి వెళ్లారు. బయలుదేరిన వారిలో జంగం లింగం, రవి, శంకర్, దత్త్రాద్రి, లింగం, బుద్ధ నర్సింలు తదితరులు ఉన్నారు.



బోధన్ : బస్సుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆర్డీఓ

హైదరాబాద్ తరలిన దళిత ప్రజలు..

బోధన్ : సామాజిక ఉద్యమ నిర్మాత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బోధన్ ఉమ్మడి మండలం నుంచి దళిత ప్రజలు హైదరాబాద్‌కు బస్సులలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ రాజేశ్వర్, తహశీల్దార్లు వరప్రసాద్, మమత జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుద్దే సావిత్రి, తహసీల్దార్ వరప్రసాద్, మమత, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ మధుకర్ తదితరులు ఉన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి (బాబు దొర) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని స్థానిక ఎస్ఐ విజయ్ కొండ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం సంత దినము కావడంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు నిత్యం కుటుంబ అవసరాల నిమిత్తం రాకపోకలు సాగిస్తున్నందున, ఎండల ప్రభావం తీవ్రంగా ఉన్నందున ప్రజల దాహార్తి దృష్ట్యా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్, నర్సాగౌడ్, షఫీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి

4

శనివారం 15 ఏప్రిల్ 2023

బీఆర్ఎస్వీ నాయకునికి పరామర్శ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు చింత శ్రీకుమారును శుక్రవారం మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు.ఇటీవల శ్రీ కుమార్ తండ్రి చింత పురుషోత్తం అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, నాయకులు బుచ్చి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి సీఐగా కృష్ణ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి



డిచ్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్గఆ కృష్ణ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన మోహన్ బదిలీ కావడంతో కృష్ణకు సీఐగా నియక నియామకం చేశారు డిచ్పల్లి సర్కిల్ పరిధిలోని జాక్రాన్‌పల్లి, ఇందల్‌వాయి, డిచ్‌పల్లి పరిధిలో ఉన్నాయి. సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చేవారితో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తామన్నారు ఏదైనా సమస్య వచ్చినప్పుడు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని సచించారు. అంతకుముందు మూడు పోలీస్ స్టేషన్లోకి చెందిన ఎస్సైలు కచ్చకాయల గణేష్, నరేష్ లు కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు.

అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా

రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుంది



మోపాల్ : హైదరాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకలు

- బీఆర్ఎస్‌నాయకులు

నవతెలంగాణ-విలేకరులు

ఆర్మూర్ :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని హైదరాబాదులో ఆవిష్కరిస్తున్న సందర్భంగా శుక్రవారం అధికారులు, సర్పంచులు, నాయకులు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ పస్కా నరసయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, డిటి విజయకాంత్ ఆలూర్ ఎంపీడీవో దత్తాద్రి ,సురభి రియల, చేపూర్ ఖానాపూర్ గ్రామాల సర్పంచులు సట్లపల్లి సవిత గణేష్, ఇందూర్ సాయన్న, సింగిరెడ్డి మోహన్, అంకాపూర్ ఎంపీటీసీ ఎంసీ గంగారెడ్డి తదితరులు తరలివెళ్లారు.

మోపాల్:మోపాల్ మండల కేంద్రం నుండి హైదరాబాద్ కి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ నాయకులు బయలుదేరి వెళ్లారు. తహసీల్దార్ శ్రీ లత అంబేద్కర్ ఫోటోకి పూలమాలవేసి హైదరాబాద్ వెళ్లే బస్సును ప్రారంభించారు. అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, హైదరాబాద్ నడి ఒడ్డున అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంవల్ల భావితరాలకు ఆయన జ్ఞాపకాలు గుర్తుంటాయని రాజ్యాంగ స్ఫూర్తికి ఇది నిదర్శనం అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాసరావు , కన్నిరాం , ఎంపీడీవో లింగం నాయక్, సర్పంచ్ క్యాతం రవి, తాడెం సర్పంచ్ భూషణ్, ఎంపీటీసీ ముత్తన్న, తదితరులు హైదరాబాద్ వెళ్లారు.



నిజామాబాద్‌రూరల్ మండలంనుండి వెళ్తున్న నాయకులు

జక్రాన్‌పల్లి:హైదరాబాదులో అంబేద్కర్ నూతన విగ్రహ ప్రారంభోత్సవానికి ప్రజలు తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి ఏర్పాటుచేసిన బస్సును ఎంపీపీ కుంచాల విమల రాజు జెండా ఊపి ప్రారంభించారు. 132వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేసీఆర్ హైదరాబాదులో 125 అడుగుల భారీ విగ్రహానికి ప్రారంభోత్సవానికి ప్రతి గ్రామం నుంచి అంబేద్కర్ వాదులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో జడ్పిటిసి తనుజ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్ నుండి జడ్పీటీసీ బొల్లెంక సుమలత గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మీసాల మధుకర్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, గుండారం సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్ ఎమ్మార్వో అనిల్, ఎంపీడీఓ మల్లేశం, సూపరిడెంట్ ప్రవీణ్, తదితరులు హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలివెళ్లారు.

పెన్షనర్స్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలు ఈనెల 15, 16 (శని. ఆది) సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి సూదం మదన్మోహన్, కోశాధికారి ఈవిఎల్ నారాయణ, జిల్లా నాయకులు ముత్తారం నరసింహా స్వామి, సుదర్శన్ రాజ్ , ప్రసాద్ రావు, భోజ రావు, తదితరులు శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రధానంగా పే రివిజన్ కమిటీ ఏర్పాటు చేయాలని, నగదు రహిత వైద్యం అన్ని కార్పొరేట్, ప్రవేట్ ఆసుపత్రులలో అనుమతించాలని, పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, ఇ.పి.ఎస్. పెన్షనర్లకు నెలకు 9వేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని, ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేయాలని, తదితర ప్రధాన సమస్యలపై చర్చించి కార్యాచరణ ప్రణాళికను ఈ మహాసభలో రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ మహాసభలకు అఖిలభారత సంఘ నాయకులతో సహాటీచర్స్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అధ్యక్షతన ఈ సభలు నిర్వహించటం జరుగుతుందని వారు తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ బాలుర హాస్టల్లో జిల్లా స్థాయి ఆరోగ్య మేళా

హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుదర్శనం



మాట్లాడుతున్న వైద్యాధికారి

నవతెలంగాణ -కంఠేశ్వర్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. సుదర్శనం అధ్యక్షతన జిల్లాస్థాయి ఆరోగ్య మేళా కార్యక్రమం న్యాల్కల్ రోడ్, నిజామాబాలోని ఇంటిగ్రిటెడ్ బాలుర హాస్టల్ శుక్రవారం నిర్వహించారు. డాక్టర్. రవితేజ పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శనం మాట్లాడుతూ..క్షయ వ్యాధి, కిటకాజనీత వ్యాధులు మలేరియా, డెంగ్యూ మొదలైన అంటువ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది విశాల రాణి డిపిఓ, స్వామి సులోచన డిపిహెచ్ఎన్ఓ, ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, రవి గౌడ్ ఎన్ టి ఈ పి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రచన కుమారి మరియు హాస్టల్ వార్డెన్ రాములు విద్యార్థులు పాల్గొన్నారు.

గైనకాలజిస్ట్ మహాలక్ష్మి మృతి

ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ సంతాపం

నవతెలంగాణ కంఠేశ్వర్

ప్రముఖ గైనాలజిస్ట్ డాక్టర్ మహాలక్ష్మి అనారోగ్యంతో గురువారం అర్ధరాత్రి తర్వాత మృతి చెందారని, ఆమె మృతికి ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున అధ్యక్షులు డాక్టర్ జార్జిరెడ్డి శుక్రవారం సంతాపం తెలిపారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమిషనర్‌గా ఉమ్మడి రాష్ట్రంలో జిల్లా ఏరియా ఆసుపత్రులలో ప్రసూతి సేవల పెరుగుదలకు ఆమె ఎంతో కృషిచేశారన్నారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్‌గా పనిచేసిన డాక్టర్ మహాలక్ష్మి , ఏపీ వైద్య విధాన పరిషత్ మాజీ కమిషనర్‌గా పనిచేశారన్నారు. ఆమెకు భర్త డాక్టర్ రఘురామి రెడ్డి-మాజీ ప్రిన్సిపాల్ ఉస్మానియా, కుమారుడు, మనవడు ఉన్నారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జార్జిరెడ్డి, సభ్యులు డాక్టర్ కిషన్, డాక్టర్ శ్రీధర్ రాజు, డాక్టర్ కేశవరావు, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ మిన్హాజ్, డాక్టర్ విశాల్ ఆకుల, డాక్టర్ పవన్, డాక్టర్ ఫణికాంత్ సంతాపం తెలిపారు.

హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



శిబిరంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని తూంపల్లి గ్రామంలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని, శాంత మల్టీస్పెషాల్టి డెంటల్ క్లినిక్ వైద్యులు డాక్టర్.భాస్కర్ నాయక్ చే ప్రజలకు ఉచిత దంత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ముందుగా రోగులకు డెంటల్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ.... గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామభివృద్ధి కోసం ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె బాలమణిమల్లేష్, ఎంపీటీసీ లింగం, ఫౌండేషన్ మెంబర్స్ గంగాధర్, వినోద్, రవి, మహేష్, బాలరాజ్, ప్రశాంత్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

సింగిల్ విండో చైర్మన్ సామా బాపురెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/సిరికొండ

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోన సముందర్ సింగిల్ విండో చైర్మన్ సామా బాపురెడ్డి అన్నారు. శుక్రవారం కోన సముందర్ సింగిల్ విండో పరిధిలోని నర్సాపూర్, దొమ్మరి చౌడు తండా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాపురెడ్డి మాట్లాడుతూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2010 రైతులకు చెల్లించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దొమ్మరి చౌడు తండా సర్పంచ్ గుగులోతు భాస్కర్, ఎంపీటీసీ సభ్యురాలు బుస్సపురం సుప్రియ నవీన్ యాదవ్, ఉపసర్పంచ్ లు పోతుగంటి స్వామి, పేరం లింబాద్రి, డైరెక్టర్ జీవన్, బీఆర్ఎస్ నాయకులు సాయి రెడ్డి, విండో కార్యదర్శి రాజేశ్వర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..



సిరికొండలో..

సిరికొండ:ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యం పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని పిఏసిఎస్ సిరికొండ చైర్మన్ మైలారం గంగారెడ్డి కోరారు. శు క్రవారం మండలంలోని కొండూరు తాళ్ల రామడుగు న్యావనంది చిన్న వాల్గోట్ గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పిస్తుందని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. మద్దతు ధర 2060 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ మంజుల, డైరెక్టర్లు సాయిరి నరసయ్య, చెలెమ్ గంగాధర్, నాయిడి చిన్నారెడ్డి, రమేష్, సర్పంచులు ఇజాప లక్ష్మీనరసయ్య, గాదరి నర్సారెడ్డి, కనక శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, చిన్నవాల్గోట్ ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, గణేష్, దడివె గంగాదాసు రైతులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల వారంరోజులపాటు నిర్వహిస్తున్నట్టు జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి మురళి మనోహర్ రెడ్డి తెలిపారు. 1944 ఏప్రిల్ 14 న ముంబయి విక్టోరియా డాక్ యార్డులో మరణించిన 66మంది అగ్నిమాపక సిబ్బంది నివాళ్లు అర్పించారు. అగ్నిమాపక కేంద్రంలో ఎగ్జిబిషన్ స్టాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మురళి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. 14 నుంచి 20 వరకు నిర్వహించే వారోత్సవాలపై సిబ్బందికి పలు సూచనలను తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి భానుప్రతాప్, కేంద్రాధికారి పి.నర్సింగారావు ఆధ్వర్యంలో శుక్రవారం అగ్రిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అందుకు డిఎఫ్ఓ సిబ్బందిని అభినందించారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో వేసవికాలం దృశ్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేశారు. శు క్రవారం సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామం గుండా వచ్చిపోయే ప్రయాణికులు, బాటసారులు, గ్రామ పంచాయతీకి వచ్చే ప్రజలకు దాహం తీర్చడానికై చల్లటి ఫిల్టర్ నీటిని ఏర్పాటుచేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, వార్డు సభ్యులు నోముల నరేందర్, సట్ట సరిత, మెట్ పల్లి లావణ్య, కుందారం శ్రావణ్, మండపల్లి మాధురి, సామ నవీన్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వసంత్ నాయక్, సందుల గంగారం, దోర రమేష్, బుఖ్య మోహన్, మేడపు రమేష్, వెంకటేష్, మేకల శ్రీనివాస్, క్రాంతి, యువజన సంఘాల సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కారోబార్ అసిఫ్‌కు సన్మానం



అసిఫ్‌ను సన్మానిస్తున్న దళితసంఘనాయకులు, గ్రామస్తులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని మెంట్రాజ్ పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దళిత సంఘాలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలకు సేవ చేస్తున్న గ్రామపంచాయతీ కారోబార్ షేక్ ఆసిఫ్‌నుఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు అమోఘమని అన్నారు. గ్రామంలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారని వారన్నారు. అంతకుముందు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గ్రామపంచాయతీ, గ్రామాభివృద్ధి, దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘాలతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్‌లో పాల్గొన్న ముస్లింసోదరులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రంజాన్ లో రోజా ఉన్నవారందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఏడవ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాసరావు, టిపిసిసి కార్యదర్శి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తాటిపల్లి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వేరువేరుగా శుక్రవారం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేశారు. డిచ్‌పల్లితోపాటు ఇందల్ వాయి మండల పోలీస్ సిబ్బంది, ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతరులు భారీ సంఖ్యలో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాండ్మెంట్ సత్య శ్రీనివాసరావు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటిపల్లి నగేష్ రెడ్డి లు మాట్లాడుతూ ముస్లిం అందరూ కలిసిమెలిసి పండుగలు చేసుకోవడం అనంద దాయకమన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం మత పెద్దలు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సుచరితరెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన రాంటం చందుతో పాటు ఆయన తల్లి రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. చెల్లికి తీవ్రవ గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి శు క్రవారం ఆర్థిక సహాయం అందజేశారు.

యువకుడికి ఆర్థిక సాయం చేసిన పైడి సుచరిత రెడ్డి...

మక్లూరు మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన మంగళి గంగాధర్(28) ఉపాధి నిమిత్తం మూడు ఏళ్ల క్రితం దుబాయ్ వెళ్లి అక్కడ ఫ్యాక్టరీలో కెమికల్ బారినపడి అనారోగ్యానికి గురయ్యాడు. నడవలేని స్థితిలో ఉన్న గంగాధర్ పరిస్థితి తెలుసుకున్న రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. సుచరిత రెడ్డి మాట్లాడుతూ అవసరం అవసరం అయితే డాక్టర్లను సంప్రదించాలని, తాను ఎల్లపుడూ సహాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ యువకులు విక్కి ,రవి,శ్రీకాంత్,అనిల్, గౌతమ్ తదితరులున్నారు.

పోటీల విజేతలు వీరే



నవతెలంగాణ-కంఠేశ్వర్

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా మోహన్ దాస్, నవత వినయకుమార్ వ్యవహరించారు. ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానంలో ఆకాంక్ష భోంస్లే, ద్వితీయ అక్షిత, తృతీయ స్థానంలో సాయిరాం నిలిచారు. వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానంలో శిల్పారాణి, ద్వితీయ తన్వి చందరాణా, తృతీయ స్థానంలో ధీరజ్ నిలిచారు. విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్ మాట్లాడుతూ.. అంబేద్కర్ మన అందరి సంపద అని, ఆయన ప్రపంచానికే మార్గదర్శి అని, ఆయన సూచించిన మార్గం మనందరికీ అనుసరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది లత,హరీష్ తదితరులు పాల్గొన్నారు.